అమలాపురం, జూలై 28 :

రాష్ట్ర ప్రజలకు పారదర్శకతతో కూడిన అవినీతిరహిత పాలన అందించాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అమలాపురంలోని ఆర్డీవో కార్యాలయం సమీపంలో 1 కోటి 40 లక్షల రూపాయలు గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం నిధులు మరియు 0.5 శాతం క్వాలిటీ కంట్రోల్ ఛార్జెస్ నిధులుతో నూతనంగా నిర్మించిన పంచాయతీరాజ్ కార్యనిర్వహక ఇంజనీరు కార్యాలయం మరియు విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ లేబ్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి 60 రోజులు కాకముందే జగన్మోహన్‌రెడ్డి పరిపాలన పట్ల రాష్ట్ర ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి అన్నారు. ప్రజా సంక్షేమం కొరకు చేపట్టిన నవరత్నాల కార్యక్రమంలో ఇప్పటికే 80 శాతం ప్రారంభించడం జరిగిందని వచ్చే జనవరి 1వ తేదీ నాటికి నూరు శాతం ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలియచేశారు. నిరుద్యోగ యువత కొరకు 4 లక్షల ఉద్యోగాలు కల్పించడం అనేది చారిత్రాత్మకమైన అంశమని అలాగే 1 లక్షా 60 గ్రామ సచివాలయాల ఏర్పాటు తద్వారా సుపరిపాలన అందించడం మరో చారిత్రాత్మక విషయమని మంత్రి అన్నారు. కోనసీమలో ఓఎన్‌జిసి, కెయిర్న్ తదితర చమురు సంస్థల కార్యకలాపాలు కారణంగాను మరియు ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వున్న దృష్ట్యా రహదార్లు, బ్రిడ్జిలు ధ్వంసం అవుతున్నాయని, వీటన్నింటి అవసరాలను సమకూర్చుకునేందుకు, పంచాయతీరాజ్ ఈఈ కార్యాలయం ఏర్పాటు ఎంతో ప్రాముఖ్యత కలిగి వుందని మంత్రి అన్నారు. అమలాపురం నియోజకవర్గాన్ని నిర్దిష్టమైన ప్రణాళికతో అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రతి ఇంటికి త్రాగునీరు అందించవలసి వుందని మంత్రి అన్నారు. ఓఎన్‌జిసి, కెయిర్న్ వంటి చమురు సంస్థల సిఎస్‌ఆర్ నిధులుతో కోనసీమ అభివృద్ధికి కృషి చేస్తామని అలాగే సాంఘిక సంక్షేమ మంత్రిగా అన్ని వసతిగృహాలను మౌళిక వసతులు కల్పించి విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీరు ఎమ్.నాగరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి.సత్యన్నారాయణరాజు, డిప్యూటీ ఇఇలు కె.రమాకాంతారావు, జె.మురళీకృష్ణ, జె.ఈ అన్నం రాంబాబు, మండల ఇంజనీరింగ్ అధికారి రాజ్ కుమార్, జడ్పీ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాండూరి శ్రీనివాసరావు, అమలాపురం మాజీ శాసనసభ్యులు కుడుపూడి చిట్టబ్బాయి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఐ.వి.సత్యన్నారాయణ, మట్టపర్తి మురళీకృష్ణ, మట్టపర్తి నాగేంద్ర, మిండుగుదిటి మోహన్, పరెల్ల రామకృష్ణ, నల్లా శివాజీ, సంసాని నాని, సుంకర సుధ, తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం, జూలై 28 :

రాష్ట్రంలో రైతుల సంక్షేమం కొరకు అహర్నిశలు కృషిచేసే ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. ఆదివారం మంత్రి పి.గన్నవరం మండలం నాగుల్లంకలో 40 లక్షల రూపాయల నిధులుతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం మరియు గిడ్డంగులను పి.గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ నిధులులో 50 శాతం నిధులు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు కాగా మిగిలిన 50 శాతం నిధులు సహకార సంఘం సమకూర్చడం జరిగింది. భవనం ప్రారంభం అనంతరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని, రైతులు కొరకు ముఖ్యమంత్రి రైతు భరోసా, ఉచిత కరెంటు, జీరో వడ్డీకే రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి ఎన్నో పథకాలు ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని మంత్రి అన్నారు. కౌలు రైతు చట్టాన్ని తీసుకువచ్చి అటు కౌలు రైతు హక్కులకు, ఇటు యజమాని అయిన రైతు హక్కులకు భంగం కలగకుండా చట్టాన్ని అమలు చేస్తున్నారని మంత్రి అన్నారు. ప్రతీ రైతుకు సంవత్సరానికి రూ.12500/-లు ఉచితంగా ఇవ్వడం ద్వారా రైతు పెట్టుబడికి అప్పు చేయకుండా ముఖ్యమంత్రి ఆదుకుంటున్నారని మంత్రి అన్నారు. రైతు కుటుంబాలకు రక్షణగా ఆపదలో ఆదుకునే నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని మంత్రి కొనియాడారు. సొసైటీకి కావలసిన ఇతర అవసరాలకు కేంద్ర సహకార బ్యాంకు లేదా ఓఎన్‌జిసి సంస్థ ద్వారా సహకారం అందిస్తామని మంత్రి అన్నారు. పి.గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ దేశంలోనే రైతు సంక్షేమం కొరకు ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ముందుగా పి.గన్నవరం మండలం ముంగండలో 25 లక్షలు రూపాయలు (ఇందులో 50 శాతం ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు, 50 శాతం సహకారం సంఘం నిధులు)తో నిర్మించిన ముంగండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనం మరియు గిడ్డంగులను మంత్రి శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబుతో కలిసి ప్రారంభించారు. పై కార్యక్రమాలలో అమలాపురం మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టిబ్బాయి, ముంగండ సొసైటీ అధ్యక్షులు బి.వెంకటసురేష్, నాగుల్లంక సొసైటీ అధ్యక్షులు భీమాల సూరిబాబు, మిండగుదిటి మోహన్, పరెల్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.